# మీ ఇంటి బిడ్డగా ఆశీర్వదించండి..

- బీజేపీని నమ్మితే మోసపోతరు
- కాంగ్రెస్‌కు ఓటేస్తే గోసపడ్తరు
- బీఆర్ఎస్ తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి నరేందర్
- నన్నపునేనికి వాడవాడలా ఘన స్వాగతం
- ఇంటింటికీ వెళ్లి ఓట్ల అభ్యర్థన

పోచమ్మమైదాన్, నవంబర్ 15: 'మీ ఇంటి బిడ్డగా వస్తున్నా. నన్ను ఆశీర్వదించండి. అధిక మెజార్టీతో గెలిపించండి' అని బీఆర్ఎస్ వరంగల్ తూర్పు అభ్యర్థి నన్నపునేని నరేందర్ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన గడపగడపకూ ప్రచారం నిర్వహించారు. 13వ డివిజన్‌లో నరేందర్‌కు ప్రజలు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. కార్పొరేటర్ సురేశ్‌కుమార్ జోషి ఆధ్వర్యంలో దేశాయిపేట నవయుగ కాలనీలోని పలు ప్రాంతాల్లో ఎమ్మెల్యే పర్యటించారు. ఇంటింటికీ వెళ్లిన నన్నపునేనికి మహిళలు ఎదురొచ్చి బొట్టుపెట్టి మంగళహారతులతో స్వాగతం పలికి ఆశీర్వదించారు. మరోపక్క డప్పుచప్పుళ్లు, బతుకమ్మలు, అభివృద్ధికి సంబంధించిన ప్లకార్డులతో ప్రజలు హాజరయ్యారు. డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్, రాష్ట్ర సరోగసి మెంబర్ డాక్టర్ హరిరమాదేవితో కలిసి ఎమ్మెల్యే మాట్లాడారు. తూర్పు నియోజకవర్గాన్ని ఎవరూ ఊహించని విధంగా అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో మరోసారి గులాబీ జెండా ఎగురడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తూర్పును కనీవినీ ఎరుగని తీరులో అభివృద్ధి చేశానని, గత ఎమ్మెల్యేకు ఇక్కడ అభివృద్ధి పనులు చేయడం చేతగాక, ప్రజల కనీస అవసరాలు తీర్చడంలో విఫలమయ్యారని ఎద్దేవా చేశారు. భవిష్యత్ తరాలు బాగుపడాలంటే మరోసారి కేసీఆర్‌ను సీఎం చేయాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు దిడ్డి కుమారస్వామి, బోగి సువర్ణ, వస్కుల బాబు, కావటి కవిత, బస్వరాజు చిన్న కుమారస్వామి, నాయకులు తుమికి రమేష్‌బాబు, మావురపు విజయభాస్కర్‌రెడ్డి, చంద్రశేఖర్, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.



దేశాయిపేటలో కాకతీయ ట్యాక్సీ స్టాండ్ యూనియన్ సభ్యులను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే



విక్టరీ చూపుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి నన్నపునేని నరేందర్

### ప్రజా సంక్షేమ ప్రభుత్వానికే మద్దతు

గిర్మాజీపేట/పోచమ్మమైదాన్: ప్రజా సంక్షేమ ప్రభుత్వానికే ప్రజల సంపూర్ణ మద్దతు ఉందని ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ యూత్ మాజీ వైస్ ప్రెసిడెంట్, సీనియర్ నాయకుడు ఎండీ రజాక్, కాంగ్రెస్ యూత్ నాయకుడు విశ్వనాథ్ అశోక్ శివనగర్‌లోని క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్‌లో చేరగా, ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వచ్చే ఎన్నికల్లో నరేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

### యూనియన్ సభ్యుల మద్దతు

పోచమ్మమైదాన్ కాకతీయ ట్యాక్సీ స్టాండ్ యూనియన్ సభ్యులు ఎమ్మెల్యే నన్నపునేనికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. దేశాయిపేటలో ఎమ్మెల్యే నరేందర్‌ను కలిసి ఏకగ్రీవ తీర్మానం చేసిన ఆమోద పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సమక్షంలో మూకుమ్మడిగా 50 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరాయి. వారికి నరేందర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి, కృతజ్ఞతలు తెలిపారు.

### బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం

గిర్మాజీపేట: వరంగల్ 33వ డివిజన్ పెరుకవాడలో బీఆర్ఎస్ డివిజన్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే నరేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యాలయాన్ని కార్యకర్తలు వినియోగించుకొని ఎన్నికల ప్రచారంలో జోరు పెంచాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ నేత ముష్కమల్ల సుధాకర్, డివిజన్ ఇన్‌చార్జి వడ్డె కోటేశ్వర్, డివిజన్ అధ్యక్షులు మీరిపెల్లి వినయ్‌కుమార్, దోమకొండ రమేశ్, దోరం ఆనంద్, మణెమ్మ, ఉపేంద్ర, లక్ష్మి, ప్రసాద్, రాకేశ్, ముద్దసాని శ్రీను, నాయకులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే నన్నపునేనికే మా మద్దతు

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్‌కే తమ సంపూర్ణ మద్దతు అని 26వ డివిజన్‌లోని సాయి, అమ్ము రెసిడెన్సీ అపార్ట్‌మెంట్ వాసులు ముక్తకంఠంతో వాగ్దానం చేశారు. బుధవారం రాత్రి కార్పొరేటర్ బాలిన సురేశ్ ఆధ్వర్యంలో అపార్ట్‌మెంట్ వాసులతో ఏర్పాటు చేసిన సమావేశానికి నరేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అపార్ట్‌మెంట్ వాసులు నరేందర్‌కు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. గత ఎన్నికల్లో మీరు సహకరిస్తే నేను ఎమ్మెల్యేగా ఎన్నికై నియోజకవర్గాన్ని అభివృద్ధిలోకి తీసుకొచ్చానని నన్నపునేని అన్నారు. కలెక్టరేట్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, రోడ్లు, డ్రైనేజీలు, బస్‌స్టేషన్, రింగ్‌రోడ్, 24 అంతస్తుల మల్టీ సూపర్ స్పెషాలిటీ దవాఖాన నిర్మాణం.. ఇలా అనేక అభివృద్ధి పనులు ముమ్మరంగా సాగుతున్నాయని చెప్పారు. హైదరాబాద్ తరహాలో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో అడుగులు వేస్తున్నానని, వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రెసిడెన్సీ అధ్యక్షుడు గట్టు శ్రీధర్, సెక్రటరీ గొరిశెట్టి శ్రీనివాస్, కోశాధికారి అడ్డగోడి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు తాటికొండ ప్రసాద్, మంచాల ప్రసాద్, సముద్రాల వెంకటేశ్వర్లు, పార్లాటి చంద్రమౌళి, గుమ్మడవెల్లి రతీశ్, ఇట్టం సురేశ్, గోపాల్‌రావు, ఉమాపతి, విద్యాసాగర్, జయశ్రీ, దీపక్, లలిత, పద్మ, వాణి, హేమలత, భారతి, లలిత పాల్గొన్నారు.

అంతేకాకుండా వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో నన్నపునేని వెంటే మేమంతా ఉంటామని గంగపుత్రులు ప్రతిజ్ఞ చేశారు. రాజశ్రీ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో నరేందర్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించి, కారు గుర్తుకే ఓటు వేస్తామన్నారు.



ఎమ్మెల్యే నరేందర్‌కు బొట్టు పెడుతున్న మహిళ

# నిర్విరామంగా..

- జోరుగా బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం
- ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలపై అవగాహన
- పార్టీ మ్యానిఫెస్టో కరపత్రాల పంపిణీ
- కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థన
- తూర్పులో నన్నపునేనిని గెలిపించాలి : బీఆర్ఎస్ శ్రేణులు

ఖిలావరంగల్, నవంబర్ 15: వరంగల్ తూర్పు నియోజకవర్గంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు నిర్విరామంగా ప్రచారం చేస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం ఖిలావరంగల్ మధ్యకోటలోని మైనార్టీ కాలనీలో బీఆర్ఎస్ అభ్యర్థి నన్నపునేని నరేందర్‌ను గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్‌కేవీ జిల్లా అధ్యక్షుడు బోగి సురేశ్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా సంక్షేమం కోసం బీఆర్ఎస్ సర్కారు అమలు చేస్తున్న పథకాలను వివరించారు. కార్యక్రమంలో ఖాజా మొయినుద్దీన్, సంగరబోయిన విజయ్, బిల్ల రవి, అభిషేక్, ఎల్లయ్య, నవీన్, సతీశ్, వేణు, ప్రభాకర్ పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ గెలుపుతోనే మేలు

కరీమాబాద్/వరంగల్‌చౌరస్తా/గిర్మాజీపేట: బీఆర్ఎస్ గెలుపుతోనే అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని కార్పొరేటర్ పోశాల పద్మ అన్నారు. రానున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి నన్నపునేని నరేందర్‌ను గెలిపించాలని కోరుతూ 41వ డివిజన్‌లో కార్పొరేటర్ పోశాల పద్మ ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు పోశాల స్వామి, కలకోట్ల రమేశ్, ఈదుల భిక్షపతి పాల్గొన్నారు. అలాగే, అండర్ రైల్వేగేట్ ప్రాంతంలోని పలు మైనార్టీ కాలనీల్లో అండర్ రైల్వేగేట్ మైనార్టీల ఇన్‌చార్జి ఎంఏ జబ్బార్ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. కార్యక్రమంలో హసన్ అలీబేగ్, దస్తగిరి పాల్గొన్నారు. తూర్పు నియోజకవర్గంలో బీఆర్ఎస్ విజయకేతనం ఎగురవేస్తుందని 27, 36 డివిజన్ల అధ్యక్షులు పోలెపాక యాకయ్య, వేల్పుగొండ యాకయ్య అన్నారు. 27వ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో ప్రచారం నిర్వహించారు. 36వ డివిజన్ పరిధిలో డివిజన్ అధ్యక్షులు వేల్పుగొండ యాకయ్య ఆధ్వర్యంలో బూత్ కమిటీ అధ్యక్షులు గడల రమేశ్, రాజారపు అనిల్, పత్తి జంపయ్యతో కలిసి డివిజన్ పరిధిలోని చింతల్, చంద్రవదన కాలనీ, జయశంకర్ కాలనీ, జ్యోతిబసునగర్, శాంతినగర్, పుప్పాలగుట్టలో బీఆర్ఎస్ సర్కారు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. అలాగే, నన్నపునేని నరేందర్‌ను గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ శ్రేణులు 25, 26, 28, 33 డివిజన్లలో బీఆర్ఎస్ నేత బస్వరాజు శ్రీమాన్, కార్పొరేటర్లు బాలిన సురేశ్, గందె కల్పన, బీఆర్ఎస్ నేత ముష్కమల్ల సుధాకర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించారు. తూర్పు నియోజకవర్గం మరింత అభివృద్ధి సాధించాలంటే కారు గుర్తుకు ఓటు వేసి నరేందర్‌ను ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తుమికి రమేశ్‌బాబు, కొలిపాక శ్రీనాథ్, జన్ను శ్యామ్, నెల్సన్ పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌తోనే పేదల సంక్షేమం

కాశీబుగ్గ: సీఎం కేసీఆర్ సారథ్యంలోని బీఆర్ఎస్ సర్కారుతోనే పేద, మధ్య తరగతి ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని మాజీ కార్పొరేటర్ ఓని భాస్కర్ అన్నారు. 19వ డివిజన్‌లోని ఇంటింటికీ తిరిగి కారు గుర్తుకు ఓటు వేసి తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండే నన్నపునేనిని ఆదరించాలని కోరారు. అలాగే, సంక్షేమ ఫలాలు అందుతున్న లబ్ధిదారులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు గోరంటల మనోహర్, మేముల నాగరాజు, పల్లకొండ ప్రభాకర్, హరి పాల్గొన్నారు.

### వాడవాడలా గులాబీ నేతల ప్రచారం

పోచమ్మమైదాన్: వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌ను గెలిపించాలని కోరుతూ 12వ డివిజన్‌లో కార్పొరేటర్ కావటి కవిత, డివిజన్ ఇన్‌చార్జి యెలుగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో వాడవాడలా ప్రచారం నిర్వహించారు. దేశాయిపేట, సెకండ్ డాక్టర్స్ కాలనీ, గాంధీనగర్‌లో ఇంటింటికీ వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సోల రాజు, ప్రధాన కార్యదర్శి కాశెట్టి వేణు, బండారి శ్రీనివాస్ పాల్గొన్నారు. 21వ డివిజన్‌లో కార్పొరేటర్ ఎండీ ఫుర్ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో అనిల్‌కుమార్, రవీందర్, గొల్లెన రవి, ముప్కె ప్రమీల, దుబాసి సమ్మక్క పాల్గొన్నారు. 23వ డివిజన్‌లో కొత్తపల్లి వినయ్ ఆధ్వర్యంలో నన్నపునేని గెలుపు కోసం ప్రచారం చేశారు. 22వ డివిజన్‌లో వరంగల్ తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్ నాయకత్వాన్ని బలపరుస్తూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి, డివిజన్ ఇన్‌చార్జి విజయభాస్కర్‌రెడ్డి, నాయకులు దయాకర్, మహేశ్, సింగారం శ్రీధర్, జన్ను ప్రమోద్, మేకల సునీల్ పాల్గొన్నారు. 24వ డివిజన్‌లో కార్పొరేటర్ ఆకుతోట తేజస్వీ శిరీష్ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు.






మధ్యకోటలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్‌కేవీ జిల్లా అధ్యక్షుడు బోగి సురేశ్, మైనార్టీ కాలనీలో ప్రచారం చేస్తున్న ఎంఏ జబ్బార్, ముస్లింలు



వరంగల్‌చౌరస్తా: 36వ డివిజన్‌లో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ డివిజన్ నాయకులు, కార్యకర్తలు



గిర్మాజీపేట: 25వ డివిజన్‌లో ఇంటింటా ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు



కాశీబుగ్గ: ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ సర్కారు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఓని భాస్కర్